క్లుప్తంగా

మహోన్నతమైన వ్యక్తి నెహ్రూ



ఏటూరునాగారం: దేశ స్వాతంత్ర ఉద్యమంలో మాజీ ప్రధాని నెహ్రూ కీలక పాత్ర పోషించిన మహోన్నత వ్యక్తి అని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు చిటమట రఘు అన్నారు. గురువారం మండల కేంద్రంలోని జవహర్‌లాల్ నెహ్రూ జయంతి వేడుకలను పురస్కరించుకుని ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా దేశానికి ఆయన చేసిన సేవలను నాయకులు కొనియాడారు. ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్, మండల పార్టీ ప్రధాన కార్యదర్శులు వావిలాల నర్సింహారావు, వావిలాల చిన్నఎల్లయ్య, టౌన్ బీసీ సెల్ అధ్యక్షులు వలస తిరుపతి, ఇర్సవడ్ల కిరణ్, నెగరికంటి ముతేష్, భరత్ తదితరులు పాల్గొన్నారు.

జ్వాలా చారిటబుల్ ట్రస్ట్‌కు గౌరవ డాక్టరేట్

మంగపేట: మండల కేంద్రంలో జ్వాలా చారిటబుల్ ట్రస్ట్‌కు ఆసియా ఇంటర్ నేషనల్ కల్చర్ రీసెర్చ్ యూనివర్సిటీ (ఇంటర్‌నేషనల్ అక్రిడిటేషన్ ఆర్గనైజేషన్ ఐఏఓ) మేనేజ్ మెంట్ హారనరీ గౌరవ డాక్టరేట్ అవార్డును గురువారం ప్రకటించింది. బోరునర్సాపురం గ్రామానికి చెందిన పూల షాపు నడిపే కోడెల నరేష్ ఆపదలో ఉన్న వారికి సాయం చేయాలన్న దృక్పదంతో 2013లో కొద్ది మంది యువకులతో కలిసి గత 11 ఏళ్లగా జ్వాలా యూత్‌ను నడిపిస్తున్నాడు. జ్వాలా యూత్, జ్వాలా చారిటబుల్ ట్రస్ట్ ద్వారా నిస్వార్థంగా ఎన్నో సేవలు అందించారు. కోవిడ్ సమయంలో మండలంలో ప్రజలకు ఎన్నో సేవలు అందించారు. ట్రస్ట్ ద్వారా చేపట్టిన కార్యక్రమాలను గుర్తించి హారనరీ డాక్టరేట్‌ను ప్రకటించడంపై ట్రస్టు చైర్మన్ కోడెల నరేష్, సభ్యులు సంతోషాన్ని వ్యక్తం చేశారు.

ఆంజనేయ స్వామి మండల దీక్షలు



వాజేడు: మండల పరిధిలోని పూసూరు గ్రామంలో అభయాంజనేయ స్వామి మండల దీక్షలను భక్తులు భారీగా స్వీకరించారు. ఆంజనేయస్వామి గురుపీఠం వద్ద గురుస్వామి సౌమిత్రి వేణుగోపాలాచార్యులు దీక్షాదారులతో గురువారం మాలాధారణ గావించారు. 90 మంది దీక్షలను చేపట్టగా వారిలో వాజేడు మండలంతో వివిధ ప్రాంతాలకు చెందిన వారు ఉన్నారు.

నిరసన



ఏటూరునాగారం: వికారబాద్ జిల్లా కలెక్టర్‌పై దాడికి నిరసనగా గురువారం తహసీల్దార్ కార్యాలయంలో మధ్యాహ్న భోజన విరామ సమయంలో సిబ్బంది నల్లబ్యాడ్జీలు ధరించి నిరసన తెలిపారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ గుర్రం జగదీశ్వర్, సర్వేర్ తాటి సత్యనారాయణ, సీనియర్ అసిస్టెంట్ కబ్బాక ధనలక్ష్మి, జూనియర్ అసిస్టెంట్ గంపల శంకర్, నాగేశ్వరావు, నర్సింహారావు, విజయలక్ష్మి తోట వెంకటనర్సమ్మ, సిబ్బంది తదితరులు ఉన్నారు.

రోడ్డు ప్రమాదంలో నలుగురికి గాయాలు



వెంకటాపురం(కె): రోడ్డు ప్రమాదంలో నలుగురికి గాయాలైన సంఘటన మండల పరిధిలోని కంకలవాగు సమీపంలో గురువారం చోటు చేసుకుంది. గ్రామస్తుల కథనం ప్రకారం.. వెంకటాపురం మండల కేంద్రం నుంచి ఏటూరునాగారం వెళ్తున్న 102 వాహనాన్ని వాజేడు మండలం చెరుకూరు నుంచి మండల కేంద్రానికి వస్తున్న ఆటో కంకల వాగు సమీపంలో ఢీ కొట్టింది. దీంతో ఆటోలో ఉన్న నూగూరు గ్రామానికి చెందిన పోశాని, రమణ, రాధిక, ధర్మారం గ్రామానికి చెందిన రాంబాబులకు గాయాలు కావటంతో వారిని 108లో వెంకటాపురం వైద్యశాలకు తరలించి చికిత్స నిర్వహించారు. మెరుగైన వైద్యం కోసం ములుగు ఏరియా వైద్యశాలకు తరలించారు.



కన్నాయిగూడెం: బాలల దినోత్సవం నిర్వహిస్తున్న ఉపాధ్యాయులు



వాజేడు: బాలల దినోత్సవంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు



గోవిందరావుపేట: బహుమతులు ఇస్తున్న ప్రధానోపాధ్యాయుడు

ఘనంగా బాలల దినోత్సవం

ములుగు రూరల్: సమాజంలో నేటి బాలలే రేపటి నవ భారత నిర్మాతలని దేవగిరిపట్నం మైనారిటీ గురుకుల పాఠశాల ప్రిన్సిపాల్ శ్రీలత అన్నారు. గురువారం పాఠశాలలో బాలల దినోత్సవం ఘనంగా నిర్వహించారు. తొలి ప్రధాన మంత్రి జవహర్ లాల్ నెహ్రూ జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అలాగే పాఠశాలలో స్వయం పరిపాలన దినోత్సవాన్ని నిర్వహించారు. విద్యార్థినులు ఉపాధ్యాయుల స్థానాలలో తరగతులకు వెళ్లి విద్యాబోధన చేపట్టారు. అనంతరం ప్రిన్సిపాల్ శ్రీలత మాట్లాడుతూ.. విద్యార్థినులు కష్టపడి చదివి ఉన్నత లక్ష్యాలకు చేరుకోవాలని అన్నారు.

వాజేడు: మండల కేంద్రంలోని ఉన్నత పాఠశాల, పెద్దగొల్లగూడెం బాలికల ఆశ్రమ పాఠశాలల్లో గురువారం జవహర్ లాల్ నెహ్రూ జయంతి సందర్భంగా బాలల దినోత్సవం నిర్వహించారు. విద్యార్థులు ఉపాధ్యాయులుగా మారి తోటి విద్యార్థులకు పాఠాలను బోధించారు.

గోవిందరావుపేట: మండలంలోని పాఠశాలల్లో బాలల దినోత్సవం నిర్వహించారు. మండల కేంద్రంలోని ప్రభుత్వ పాఠశాల ప్రధానోపాధ్యాయుడు కుందూరి సోమారెడ్డి విద్యార్థులకు ప్రోత్సాహక బహుమతిగా స్టడీ మెటీరియల్ అందజేశారు. మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల ప్రాజెక్ట్ నగర్‌లో డీఎస్‌ఆర్ ట్రస్ట్ వారి సహకారంతో విద్యార్థులకు మండల విద్యాధికారి గొంది దివాకర్, సమగ్ర శిక్షకో ఆర్డినేటర్లు అర్షం రాజు, గుల్లపెల్లి సాంబయ్య ఆధ్వర్యంలో నోటు బుక్స్‌ను అందజేశారు. పస్రా గ్రామ పంచాయతీలో ఆర్‌డీటీ సంస్థ ఆధ్వర్యంలో ఆర్ట్ ఫెస్టివల్ నిర్వహించారు. పస్రా గ్రామంలోని సెయింట్ మేరీస్ స్కూల్ లో చిల్డ్రన్స్ డే వేడుకలు నిర్వహించి విద్యార్థులకు బహుమతులు అందజేశారు. కాగా, విద్యార్థులకు ఎంపీడీఓ జవహర్ రెడ్డి బహుమతులు అందజేశారు.

కన్నాయిగూడెం: మండల పరిధిలోని చింతగూడెం పాఠశాలలో గురువారం బాలల దినోత్సవ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా జవహర్ లాల్ నెహ్రూ చిత్ర పటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో హెచ్‌ఎం కోరడట్ల రవీందర్, పాఠశాల కమిటీ చైర్మన్ సారక్క, ఉపాధ్యాయులు లావణ్య, సతీస్ కుమార్, రాజు ఉన్నారు.

మంగపేట: మండల కేంద్రంలోని ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు బాలల దినోత్సవాన్ని పురస్కరించుకుని అబ్దుల్ కలాం ఫౌండేషన్ సీఈఓ మానస దుప్పట్లు, ఎగ్జామ్ ప్యాడ్‌లు, పెన్నులు ఎంఈఓ మేనకతో కలిసి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా అబ్దుల్ కలాం ఫౌండేషన్ సీఈఓ మానస, అడ్వైజర్ కనకరాజు విద్యార్థిని విద్యార్థులకు బాలల దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రాథమిక పాఠశాల హెచ్‌ఎం వెంకటస్వామి, ఉపాధ్యాయులు నయీమున్నిసాబేగం, వందన, పీజీహెచ్‌ఎం పీహెచ్‌ఎస్ కొయ్యగూడ పాల్గొన్నారు.

నర్సింహసాగర్‌లో..

మండలంలోని నర్సింహసాగర్ జెడ్పీ ఉన్నత పాఠశాలలో బాలల దినోత్సవాన్ని పురస్కరించుకుని హెచ్‌ఎం కొమరం నాగభూషణం ఆధ్వర్యంలో గురువారం స్వయం పరిపాలన దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. విద్యార్థులు ఒక్కరోజు ఉపాధ్యాయులుగా వ్యవహరించి తోటి విద్యార్థులకు పాఠాలు బోధించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు తిరుమల బాలాజీ, సుధాకర్, మాధవి, కవిత పాల్గొన్నారు.

వెంకటాపురం(ఎం): మండల కేంద్రంలోని వేద వ్యాస ఉన్నత పాఠశాలలో బాలల దినోత్సవాన్ని నిర్వహించారు. నెహ్రూ చిత్రపటానికి ప్రధానోపాధ్యాయుడు పోశాల వీరమల్లు పూలమాల వేసి నివాళులర్పించారు. కరస్పాండెంట్ భాషబోయిన జగదీశ్వర్, డైరెక్టర్స్ చింతిరెడ్డి సూర్యప్రకాశ్‌రెడ్డి, పసునూటి రాజయ్య, దగ్గు ప్రభాకర్‌రావులు తదితరులు పాల్గొన్నారు.

వెంకటాపురం(కె): మండలంలో ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలలో నెహ్రూ చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా పాఠశాలల్లో విద్యార్థులు సాంస్కృతిక కార్యక్రమాలలో ఉత్సహంగా పాల్గొన్నారు.



ములుగు రూరల్: బాలల దినోత్సవంలో మైనారిటీ గురుకుల పాఠశాల విద్యార్థులు



మంగపేటలో..



వెంకటాపురం(ఎం): నృత్యాలు చేస్తున్న విద్యార్థులు



వెంకటాపురం(కె): సాంస్కృతిక కార్యక్రమంలో..



మంగపేట: స్వయం పరిపాలనలో..

విద్యార్థులకు అభినందనలు



జ్ఞాపికలు అందజేస్తున్న కలెక్టర్ దివాకర

ఏటూరునాగారం: బాలల దినోత్సవం సందర్భంగా మండలంలోని రామన్నగూడెం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన విద్యార్థులను కలెక్టర్ టి.దివాకర గురువారం అభినందించారు. జిల్లా కేంద్రంలోని కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్‌లో సౌత్ ఇండియా సైన్స్ ఫెయిర్‌లో పాల్గొన్న జెడ్పీహెచ్‌ఎస్‌కు చెందిన 10వ తరగతి విద్యార్థులు గార రక్షిత, గార మైథిలి, 9వ తరగతి విద్యార్థులు బొల్లె మణీష్‌ను, కవితల విభాగంలో ప్రతిభ కనబర్చిన కమ్మం సుష్మ శ్రీలను కలెక్టర్ శాలువలతో సన్మానించి మెమోంటోలను అందజేశారు. విద్యార్థులను గైడ్ టీచర్ జి.శ్యాంసుందర్‌రెడ్డి, హెడ్ మాస్టర్ కొయ్యడ మల్లయ్య, ఉపాధ్యాయులు అభినందించారు.

దళారులను నమ్మి మోసపోవద్దు

గోవిందరావుపేట: రైతులు దళారులకు నమ్మి మోసపోవద్దని పస్రా ఎస్సై కమలాకర్ అన్నారు. మండల పరిధిలోని కోటగడ్డ, గాంధీనగర్, గోవిందరావుపేట గ్రామాలలోని రైతులతో గురువారం ఎస్సై సమావేశం ఏర్పాటు చేసి వారికి సూచనలు చేశారు. ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాల వద్దనే రైతులు ధాన్యాన్ని అమ్ముకోవాలని అన్నారు. మండలంలోని రైతులకు ఏమైనా ఇబ్బందులు తలెత్తినట్లయితే తమ దృష్టికి తీసుకురావాలని అన్నారు.

సహకార వారోత్సవాలు

వాజేడు: మండల కేంద్రంలోని స్థానిక సహకార సంఘం వద్ద గురువారం అఖిల భారత సహకార వారోత్సవాలు నిర్వహించారు. ఈ సందర్భంగా జెండాను సంఘ అధ్యక్షుడు ఎగ్గడి అంజయ్య ఎగురవేసి మాట్లాడారు. ప్రతీ రైతు సంఘ అభివృద్ధికి తోడ్పాటును అందిస్తూ వారు కూడా అభివృద్ధి చెందాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సంఘ ఉపాధ్యక్షుడు వత్సవాయి జగన్నాథరాజు, పాలకవర్గ సభ్యుడు జాడి సమ్మయ్య, రైతులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

బూత్ స్థాయిలో పార్టీ బలోపేతానికి కృషి



ములుగు రూరల్: మాట్లాడుతున్న బలరాం

ములుగు రూరల్: భారతీయ జనతా పార్టీ బూత్ స్థాయిలో బలోపేతానికి కార్యకర్తలు కృషి చేయాలని జిల్లా అధ్యక్షుడు బలరాం అన్నారు. గురువారం జిల్లాకేంద్రంలోని పార్టీ కార్యాలయంలో ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈ నెల 15 నుంచి 25వ వరకు బూత్ స్థాయి ఎన్నికలు నిర్వహించాలని సూచించారు. కాంగ్రెస్ పార్టీ ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయడంలో విఫలమైన తీరును ప్రజలకు వివరించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో గిరిజన మోర్చ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కొత్త సురేందర్, భూక్య జవహర్‌లాల్, రవింద్రాచారి, కుమార్, నాగరాజు, రవిరెడ్డి, మహేందర్ పాల్గొన్నారు.

గోవిందరావుపేట: ప్రతీ ఒక్క కార్యకర్త బీజేపీ బలోపేతానికి కృషి చేయాలని ఆ పార్టీ మండల ఎన్నికల రిటర్నింగ్ అధికారి జినుకల కృష్ణాకర్ అన్నారు. మండలంలో పార్టీ కమిటీల ఎన్నికలకు సమాయత్తానికి గురువారం పస్రాలో మండల స్థాయి సమావేశం మండల కన్వీనర్ మార్క సతీష్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ కన్వీనర్ జాడి వెంకట్, ఎనుగు రవీందర్ రెడ్డి, కొత్త సుధాకర్ రెడ్డి, చందా జ్యోతి, విజయలక్ష్మీ, సత్యనారాయణ, రవి శంకర్, మురళి, కిషోర్, మధు తదితరులు పాల్గొన్నారు.

సీఎంఆర్‌ఎఫ్ చెక్కు అందజేత

ఏటూరునాగారం: మండల కేంద్రానికి చెందిన పర్వతాల లాలయ్య ఇటీవల అనారోగ్యంతో ప్రైవేట్ ఆస్పత్రిలో చికిత్స పొందాడు. దీంతో ఆర్థిక సాయం కోసం ముఖ్యమంత్రి సహాయ నిధికి దరఖాస్తు చేసుకోగా మంజూరైన చెక్కును బీఆర్‌ఎస్ జిల్లా అధ్యక్షుడు కాకులమర్రి లక్ష్మణ్‌బాబు గురువారం అందజేశారు. గడదాసు సునిల్, తుమ్మ మల్లారెడ్డి, భ్యూజంపన్న, విజయ, నాగరాజు, ప్రదీప్ ఉన్నారు.



చెక్కు అందజేస్తున్న లక్ష్మణ్‌బాబు

ప్రభుత్వ భూములను ఆక్రమిస్తే చర్యలు

ఏటూరునాగారం: ప్రభుత్వ భూములను ఆక్రమిస్తే చర్యలు తప్పవని అసిస్టెంటు ప్రాజెక్టు అధికారి భీంరావు తెలిపారు. మండలంలోని ఆకులవారి ఘనపురం గ్రామంలోని సర్వే నంబర్ 209లో పలువురు దౌర్జన్యంగా వచ్చి తమ భూమిని ఆక్రమించుకున్నారని న్యాయం చేయాలని పలువురు ఐటీడీఏ పీఓకు వినతిపత్రం సమర్పించారు. దీంతో స్పందించిన ఐటీడీఏ పీఓ తహసీల్దార్ జగదీశ్, సీఐ శ్రీనివాస్ సంయుక్తంగా క్షేత్ర స్థాయిలో విచారణ చేయాలని ఆదేశాలు జారీ చేశారు. దీంతో వారు గురువారం మోఖాపై వెళ్లి సర్వే నం.209 స్థలంలో కొత్తగా గుడిసెలు వేసుకున్న వారితో మాట్లాడారు. 209 సర్వే నంబర్ రికార్డ్ ప్రకారం శిఖం భూమి అని ఆక్రమణలు చేయడం నిర్మాణం చేయడం చట్ట విరుద్ధమని ఎలాంటి నిర్మాణాలు చేయవద్దని యథాస్థితి కొనసాగించాలని ఆదేశించారు. కాగా, మండల పరిధిలోని ప్రజలు ప్రభుత్వ భూములను ఆక్రమించడం, చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడడంతో పాటు ఇలాంటి విషయాల్లో దళారులను దూరంగా ఉండాలని సోషల్ మీడియాలో వస్తున్న కథనాలను నమ్మవద్దని ఏపీఓ భీమ్‌రావు ఈ సందర్భంగా తెలిపారు.



శిఖం భూమి వద్ద సర్వే చేస్తున్న అధికారులు

టై బెల్ట్, ఐడీ కార్డుల పంపిణీ



అందజేసిన టై బెల్టులు, ఐడీ కార్డులతో విద్యార్థులు

మంగపేట: మండలంలోని రాజుపేట జెడ్పీ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు ఎన్‌ఆర్‌ఐఎస్‌ల సాయంతో టై బెల్ట్, ఐడీ కార్డులను గురువారం ఉచితంగా పంపిణీ చేశారు. ఈ సందర్భంగా హెచ్‌ఎం బానోత్ బాలజీ మాట్లాడుతూ.. పాఠశాల ఉపాధ్యాయుడు కొత్తపలి పోషన్న ప్రత్యేక చొరవతో అమెరికాలో ఉద్యోగంలో చేస్తున్న అతడి స్నేహితులైన ఎర్రం నగేష్, డాక్టర్ లలిత్‌కుమార్, శివ చకిలం, శ్రావణ్ విద్యార్థులకు రూ.21000 విలువ చేసే టై బెల్టు, ఐడీ కార్డులు అందజేసినట్లు తెలిపారు. అలాగే 100 శాతం హాజరైన పాఠశాలలోని 110 మంది విద్యార్థులకు ఉపాధ్యాయుడు పోషన్న సొంతగా ప్రోత్సాహక బహుమతులను అందజేశాడు. ఈ కార్యక్రమంలో అమ్మ ఆదర్శ పాఠశాల చైర్‌పర్సన్ ఎర్రం సుమతి, పాఠశాల ఉపాధ్యాయులు నాగమణి, శివ, నాగేంద్రప్రసాద్, వీరనారాయణ, జమున, గణేష్, రామారావు, రాజ్యలక్ష్మి, పావని, గడ్డం శ్రీనివాస్, పద్మ, ప్రవీణ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మార్పీకి విక్రయించాలి



సమావేశంలో పాల్గొన్న షాపుల యజమానులు

వెంకటాపురం(కె): రైతులకు ఎమ్మార్పీకే ఎరువులు, పురుగు మందులు విక్రయించాలని మండల వ్యవసాయ అధికారి నవీన్ అన్నారు. గురువారం మండల పరిధిలోని పాత్రాపురం రైతు వేదికలో పురుగు మందులు, ఎరువుల షాపు యజమానులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. నాణ్యమైన ఎరువులు, విత్తనాలు, పురుగు మందులను రైతులకు విక్రయించాలని అన్నారు. ఈ సమావేశంలో ఏఈఓలు శ్యామ్ కుమార్, ప్రియాంక, శ్రీకన్య, తదితరులు ఉన్నారు.

సమస్యలు పరిష్కరించాలి



వినతిపత్రం అందజేస్తున్న నాయకులు

వెంకటాపురం(కె): మండలంలోని విద్యారంగంలో ఉన్న సమస్యలను పరిష్కరించాలని కోరుతూ గురువారం మండల విద్యాశాఖ అధికారి సత్యనారాయణకు ఎస్‌ఎఫ్‌ఐ నాయకులు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఎస్‌ఎఫ్‌ఐ డివిజన్ అధ్యక్షులు వంశీ మాట్లాడుతూ.. మధ్యహన్న భోజనానికి మెస్ చార్జీలు పెంచినట్లుగా ప్రభుత్వ పాఠశాలల్లో పెంచాలని అన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు నరేష్ తదితరులు ఉన్నారు.

మహాసభను విజయవంతం చేయండి

వెంకటాపురం(కె): మండల కేంద్రంలో ఈ నెల 18న నిర్వహించే సీపీఎం మండల మహాసభను విజయవంతం చేయాలని పార్టీ మండల కార్యదర్శి కుమ్మరి శ్రీను అన్నారు. గురువారం మండల కేంద్రంలో పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఈ మహాసభలో ప్రజలు పడుతున్న సమస్యలను గుర్తించి పరిష్కారం కోసం చేయాల్సిన ఉద్యమాలను, భవిష్యత్ ప్రణాళికను రూపొందిచనున్నట్లు తెలిపారు. నాయకులు గ్యానం వాసు, కట్ల నర్సింహాచారి, తోట నాగేశ్వరావు, రాంబాబు, ప్రసాద్, వంకా రాములు తదితరులు ఉన్నారు.

ప్రపంచంలో విలువైన సంపద చదువు

ఎస్ఎస్‌తాడ్వాయి: ప్రపంచంలో చదువు కంటే విలువైన సంపద ఏది లేదని ప్రిన్సిపాల్ అవిలయ్య అన్నారు. గురువారం మండల కేంద్రంలోని జూనియర్ కళాశాలలో ఫ్రెషర్స్ డే వేడుకలను ఘనంగా నిర్వహించారు. ద్వితీయ సంవత్సరం విద్యార్థులు ప్రథమ సంవత్సర విద్యార్థులకు స్వాగతోత్సవ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ మాట్లాడుతూ.. విద్యార్థులు కష్టపడి చదువుకుని ఉన్నత స్థాయికి చేరుకోవాలన్నారు. ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామ్ ఆఫీసర్ కొమ్మాల సంధ్య, లైబ్రేరియన్ కమలాదేవి, అధ్యాపకులు కిషన్, భిక్షం, రాజ్ కుమార్, రాజు, అశోక్, శ్రీలత, నాగరాజు, హరికృష్ణ, దివ్య పాల్గొన్నారు.



ఫ్రెషర్స్ డే వేడుకల్లో పాల్గొన్న విద్యార్థులు

విద్యార్థులు ఉన్నత స్థాయికి చేరుకోవాలి



మాట్లాడుతున్న ఎస్సై శ్రీకాంత్‌రెడ్డి

ఎస్ఎస్‌తాడ్వాయి: విద్యార్థులు బాగా చదువుకుని ఉన్నత స్థాయికి చేరుకోవాలని తాడ్వాయి ఎస్సై శ్రీకాంత్‌రెడ్డి అన్నారు. గురువారం జాతీయ బాలల దినోత్సవం సందర్భంగా మండల కేంద్రంలోని ఇందిరానగర్‌లోని జెడ్పీ పాఠశాలలోని విద్యార్థులకు పరీక్ష ప్యాడ్‌లు, స్టడీ స్టేషనరీలను ఆయన అందజేశారు. విద్యార్థులు క్రమశిక్షణతో చదువుకుని తల్లిదండ్రుల కలలను సాకారం చేయాలన్నారు. విద్యార్థులకు సైబర్ నేరాలపై అవగాహన కల్పించారు. ఆకతాయిలు వేధిస్తే వెంటనే షీటీంలకు సమాచారం అందించాలన్నారు. ఈ కార్యక్రమంలో హెడ్ కానిస్టేబుల్ రవి, కానిస్టేబుళ్లు సాంబయ్య, వేణుకుమార్, వెంకట్ పాల్గొన్నారు.

గడ్డిమందు తాగి విద్యార్థి ఆత్మహత్యాయత్నం

ములుగు రూరల్: గడ్డిమందు తాగి విద్యార్థి ఆత్మహత్యాయత్నానికి పాల్పడిన సంఘటన మండలంలోని బండారుపల్లి గురుకుల పాఠశాల సమీపంలో గురువారం చోటు చేసుకుంది. బాధిత కుటుంబ సభ్యులు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. జయశంకర్ భూపాలపల్లి జిల్లా గణపురం మండలం బుద్దారం గ్రామానికి చెందిన తుమ్మ రాజేశ్ బండారుపల్లి గురుకుల పాఠశాలలో ఇంటర్ సెకండ్ ఇయర్ చదువుతున్నాడు. రాజేశ్ సెలవుపై ఆధార్ అప్డేట్ చేసుకునేందుకు ఇంటికి వెళ్లాడు. రాజేష్ చిన్నతనంలోనే తల్లితండ్రులు మృతిచెందడంతో అతడి మామ ఇంట్లో ఉంటూ చదువుకుటున్నాడు. ఆధార్ అప్డేట్ కోసం వచ్చిన రాజేశ్ చెప్పకుండా వేరే ఊరు వెళ్లాడని మామ మందలించడంతో గురువారం కళాశాలకు వెళ్తున్నానని చెప్పి ములుగుకు వచ్చాడు. జిల్లాకేంద్రంలో తిరుమల ఫర్టిలైజర్‌లో గడ్డి మందును కొనుగోలు చేసి పాఠశాల వెనక భాగంలో ప్రహరి వద్దకు వెళ్లి గడ్డిమందు తాగి అక్కడే కూర్చున్నాడు. గమనించిన పాఠశాల విద్యార్థులు ఉపాధ్యాయులకు సమమాచారం అందించగా ములుగు ఏరియా ఆస్పత్రిలో చేర్పించి చికిత్స అందిస్తున్నారు. కాగా, నిబంధనలకు విరుద్ధంగా మైనర్‌కు గడ్డి మందు అమ్మిన జిల్లా కేంద్రంలోని తిరుమల ఫర్టిలైజర్‌పై చర్య తీసుకోవాలని రాజేశ్ కుటుంబ సభ్యులు అధికారులను డిమాండ్ చేస్తున్నారు.



చికిత్స పొందుతున్న రాజేశ్

ఎస్సీ వర్గీకరణను అమలు చేయాలి

వెంకటాపురం(ఎం): కమిటీలతో కాలయాపన చేయకుండా వెంటనే ఎస్సీ వర్గీకరణను అమలు చేయాలని ఎమ్మార్పీఎస్ రాష్ట్ర అధికార ప్రతినిధిది బుర్రి సతీష్ పేర్కొన్నారు. గురువారం మండల కేంద్రంలో నిర్వహించిన ఎమ్మార్పీఎస్ ముఖ్య కార్యకర్తల సమావేశానికి ఆయన హాజరై మాట్లాడారు. ఎస్సీ వర్గీకరణ ద్వారానే ఉద్యోగ నియమాకాలు చేపట్టాలని డిమాండ్ చేశారు. అనంతరం ఎమ్మార్పీఎస్ మండలాధ్యక్షునిగా మోరె లింగస్వామి, అధికార ప్రతినిధిగా అల్లకొండ కుమార్‌ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఎంఎస్‌పీ జిల్లా ప్రధాన కార్యదర్శి కాడపాక శ్యాంబాబు, నాయకులు ఇరుగు పైడి, మడిపెల్లి శ్యాం, కరుణాకర్, నెమలి నర్సయ్య, చింత కృష్ణ, జగ్గారావు, మొగిలి ఉన్నారు.

గ్రామ సభల ద్వారానే ఎంపిక చేయాలి



వాజేడు: ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారుల ఎంపిక ప్రక్రియను ఏజెన్సీలో పెసా గ్రామ సభల ద్వారా చేపట్టాలని గోండ్వాన సంక్షేమ పరిషత్ రాష్ట్ర కార్యదర్శి పూనెం సాయి డిమాండ్ చేశారు. ఈ మేరకు తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ వీరభద్ర ప్రసాద్‌కు గురువారం వినతిపత్రం అందజేశారు. ఏజెన్సీ చట్టాలను గౌరవిస్తూ అందుకు అనుగుణంగా అధికారులు ప్రక్రియను ప్రారభించాలని డిమాండ్ చేశారు. ఆదివాసీ విద్యార్థి సంక్షేమ పరిషత్ జిల్లా అధ్యక్షుడు సురేష్, యాలం కోటేశ్వరరావు ఉన్నారు.

క్లుప్తంగా

పేదలకు అండగా కాంగ్రెస్



గోవిందరావుపేట: పేదలకు అండగా కాంగ్రెస్ ఉంటుందని పార్టీ మండల అధ్యక్షుడు పాలడుగు వెంకటకృష్ణ అన్నారు. మండల పరిధిలోని రాఘవపట్నం గ్రామానికి చెందిన అనాథ వృద్ధురాలు సగులూరి వెంకటమ్మ ఇంటి గోడలు ఇటీవల కురిసిన భారీ వర్షాలకు కూలిపోయాయి. దీంతో ప్రభుత్వం తక్షణ సాయం కింద రూ.16 వేలను అందించగా రేకులు వేయించి ఆశ్రమం కల్పించారు. కాగా, పాలడుగు వెంకటకృష్ణ ఆధ్వర్యంలో బాగు చేయించిన ఇంటిలోకి శుక్రవారం పార్టీ జిల్లా మహిళ అధ్యక్షురాలు రేగ కల్యాణి దగ్గర ఉండి బాధితురాలు సగులూరు వెంకటమ్మను ఇంటిలోకి పంపించారు. దీంతో వృద్ధురాలు ఆనందం వ్యక్తం చేసింది. ఈ కార్యక్రమంలో పార్టీ మండల కార్యకర్తలు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

ధాన్యాన్ని తక్షణమే కొనుగోలు చేయాలి



మల్లూర్: కొనుగోలు కేంద్రాల్లో ఉన్న ధాన్యాన్ని యుద్ధ ప్రాతిపాదికన తక్షణమే కొనుగోలు చేయాలని ప్రజా సంఘాల నాయకులు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మండలంలోని కొయ్యూరులోని ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని వారు శుక్రవారం పరిశీలించారు. ఈ సందర్భంగా ప్రజాసంఘాల నాయకుడు పీక కిరణ్ మాట్లాడుతూ.. కొనుగోలు కేంద్రాలను పేరుకు మాత్రమే ప్రారంభించారని అన్నారు. తేమా, తాలు తదితర కారణాలతో నెలలు గడుస్తున్నా ధాన్యాన్ని కొనుగోలు చేయడం లేదని ఆరోపించారు. రాష్ట్ర ప్రభుత్వం సన్నరకం ధాన్యానికి క్వింటాకు రూ.500 బోనాస్ ఇస్తామని చెప్పిందని కాని రకాల ధాన్యానికి బోనస్ ఇవ్వాలని కోరారు.

గుర్తుతెలియని మహిళ మృతి



మహిళ(ఫైల్)

ములుగు: ములుగు ఏరియా ఆస్పత్రిలో గుర్తుతెలియన మహిళ మృతిచెందినట్లు ఎస్సై వెంకటేశ్వర్‌రావు తెలిపారు. ఎస్సై తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి.. ఆలుబాకలో గత వారం రోజుల క్రితం ఒంటరిగా ఉండి ఇబ్బందులు పడుతుండడాన్ని గమనించి స్థానికులు వెంకటాపురం(కె) ఆస్పత్రికి తరలించారు. అక్కడి నుంచి ఈనెల 09న మెరుగైన చికిత్సకోసం జిల్లా కేంద్రంలోని ఏరియా ఆస్పత్రికి తరలించారు. ఆలుబాక స్థానికులను అడిగితే ఒడిశా రాష్ట్రానికి చెందిందని, భద్రాచలంలో మేస్త్రీ పని చేసుకుంటూ బతికేదని తలిపారని ఎస్సై అన్నారు. భద్రాచలం, చర్ల, వెంకటాపురం(కె), వాజేడు మండలంలో ఒడిశా నుంచి పని నిమిత్తం వచ్చిన వారు గుర్తించినట్లయితే ములుగు ఎస్సై నంబర్ 87126 70081, పోలీస్ స్టేషన్ నెంబర్ 87126 70082కు సంప్రదించాలని సూచించారు.

మార్కెట్ యార్డులో సౌకర్యాలు నిల్



పిచ్చి మొక్కలతో ఉన్న మార్కెట్ యార్డు ఆవరణ



మార్కెట్ యార్డులో ఉన్న చెత్త

- ఇబ్బందులు పడుతున్న రైతులు
- పట్టించుకోని అధికారులు

వెంకటాపురం(కె): మండల కేంద్రంలోని వ్యవసాయ మార్కెట్ యార్డులో సరైన సౌకర్యాలు లేక రైతులు ఇబ్బందులు పడుతున్నారు. అధికారులు మార్కెట్ యార్డులో కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారు. మార్కెట్ యార్డులో పిచ్చి మొక్కలు, బురద గుంటలు ఉండటంతో పాటు తొలగించిన చెత్తను సైతం మార్డు మైదానంలో ఉంచారు. దీంతో రైతులు ధాన్యం రాసులుగా పోసుకోని ఆరబెట్టుకునేందుకు ఇబ్బందులు పడుతున్నారు. దీంతో యార్డు వెనుక ప్రాంతంలో ఉన్న మైదానంలో ధాన్యాన్ని ఆరబోసుకుంటున్నారు. మార్కెట్ యార్డులో కనీసం రైతులకు కావాల్సిన తాగు నీరు, విద్యుత్ లైట్లను కూడా మార్కెట్ కమిటీ అధికారులు ఏర్పాటు చేయలేదు. చెత్తను రైతులే స్వయంగా తొలగించుకోని మైదానాన్ని శుభ్రం చేసుకుంటున్నారు. ఇప్పటికైన మార్కెట్ యార్డు మైదానంను అధికారులు శుభ్రం చేసి, విద్యుత్ లైట్లు, తాగు నీటి సౌకర్యం కల్పించేలా చర్యలు చేపట్టాలని రైతులు కోరుతున్నారు. మార్కెట్ యార్డు చుట్టూ ఏర్పాటు చేసిన ప్రహరీ సైతం కూలి పోవటంతో ధాన్యం ఆరబోసుకున్న రైతుల ధాన్యానికి రక్షణ లేకుండా పోతుందని రైతులు వాపోతున్నారు. అధికారులు మార్కెట్ యార్డును పరిశీలిచి సౌకర్యాలు కల్పించేలా చర్యలు చేపట్టలని కోరుతున్నారు.



చెత్తను తొలగిస్తున్న రైతులు



కూలిపోయిన యార్డు ప్రహరీ

సౌకర్యాలు లేవు



మండల కేంద్రంలోని మార్కెట్ యార్డులో రైతులకు కావాల్సిన సౌకర్యాలను అధికారులు కల్పించలేదు. యార్డులో పిచ్చి మొక్కలు, బురద గుంటలు చెత్త చెదారంతో ఉంది. యార్డు మైదానంలో ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రంలో ధాన్యం ఆరబెట్టుకోలేక పోతున్నాం. అధికారులు కనీస సౌకర్యాలు కల్పించలేదు.

-నర్సింహరావు, రైతు, వెంకటాపురం

శుభ్రం చేసుకుంటున్నాం..



మార్కెట్ యార్డులో ధాన్యం అరబెట్టుకునేందుకు సరైన సౌకర్యాలు లేక పోవటంతో మార్కెట్ యార్డు వెనుక ఉన్న మైదానంలో పిచ్చి మొక్కలను చెత్తను శుభ్రం చేసుకోని ధాన్యాన్ని ఆరబెట్టుకుంటున్నాం. ఇప్పటికైన అధికారులు మార్కెట్ యార్డు ఆవరణంలోని సౌకర్యాలు కల్పించేలా చర్యలు చేపట్టాలి.

- నరేష్, రైతు, వెంకటాపురం

సమగ్ర కుటుంబ సర్వే పరిశీలన



సర్వేను పరిశీలిస్తున్న ఎంపీడీఓ జవహర్‌రెడ్డి

గోవిందరావుపేట: మండల పరిధిలోని చల్వాయి గౌరారం గడ్డలో గ్రామ కార్యదర్శి చుంచు భారతి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న కుల గణన సర్వేను శుక్రవారం ఎంపీడీఓ జవహర్‌రెడ్డి పరిశీలించారు. ఈ సందర్భంగా ఎంపీడీఓ మాట్లాడుతూ.. సామాజిక వర్గాల వారీగా కులగణన చేసి సంక్షేమ పథకాలు అమలు చేసేందుకు ప్రభుత్వం కుల గణన సర్వే ప్రారంభించిందని అన్నారు. ఈ అవకాశాన్ని అందరూ సద్వినియోగం చేసుకోవాలని, ప్రజలు సిబ్బందికి సహకరించాలని తెలిపారు. అనంతరం సిబ్బందికి పలు సూచనలు చేశారు.

సర్వేకు సహకరించాలి



సర్వేను పరిశీలిస్తున్న ఎంపీఓ

వాజేడు: రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన కుటుంబ సమగ్ర సర్వేకు ప్రజలు సహకరించాలని ఎంపీఓ శ్రీకాంత్ నాయుడు కోరారు. మండలంలో నిర్వహిస్తున్న సర్వేను శుక్రవారం ఎంపీఓ పరిశీలించారు. ఈ సందర్భంగా ఎన్యుమరేటర్లకు పలు సూచనలు చేశారు.

'జ్వాలా ట్రస్ట్'కు గౌరవ డాక్టరేట్ ప్రదానం



గౌరవ డాక్టరేట్‌ను స్వీకరిస్తున్న నరేశ్, రాకేశ్

మంగపేట: మండల కేంద్రంలోని జ్వాలా చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ కోడెల నరేష్, ప్రధాన కార్యదర్శి మునిగాల రాకేశ్ శుక్రవారం గౌరవ డాక్టరేట్ అందుకున్నారు. జ్వాలా చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో గత 11 ఏళ్లుగా సామాజిక సేవలు అందిస్తున్నందుకు గాను ఆసియా ఇంటర్ నేషనల్ కల్చర్ రీసెర్చ్ యూనివర్సిటీ(ఇంటర్‌నేషనల్ అక్రిడిటేషన్ ఆర్గనైజేషన్ ఐఏఓ) మేనేజ్ మెంట్ హానరరీ డాక్టరేట్ అవార్డును గురువారం ప్రకటించిన విషయం తెలిసిందే. ఈ మేరకు హైదరాబాద్‌లోని సిటీ కల్చరల్ సెంటర్ ఆడిటోరియంలో నిర్వహించిన గౌరవ డాక్టరేట్ అవర్డుల ప్రదానోత్సవం కార్యక్రమంలో వారు గౌరవ డాక్టరేట్ అవార్డుతో పాటు భారతీయ స్ఫూర్తి సేవారత్న నేషనల్ అవార్డును స్వీకరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. గౌరవ డాక్టరేట్ అవార్డును అందుకోవడం తమకేంతో ఆనందంగా ఉందని తాము చేస్తున్న సామాజిక సేవకు ప్రోత్సాహాన్ని అందించి సహాయ సహకారాలు అందించిన దాతలు, సహకరించిన ప్రతి ఒక్కరికీ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

సీఎంఆర్‌ఎఫ్ చెక్కు అందజేత

ఏటూరునాగారం: మండల కేంద్రానికి చెందిన గుర్రం కనకయ్య అనారోగ్యతో ఓ ప్రైవేట్ ఆస్పత్రిలో చికిత్స పొంది ఇటీవల మృతి చెందాడు. కాగా బాధిత కుటుంబ సభ్యులు ఆర్థిక సాయం కోసం సీఎంఆర్‌ఎఫ్‌కు దరఖాస్తు చేసుకోగా రూ.60వేల చెక్కు మంజూరైంది. దీంతో చెక్కును శుక్రవారం బీఆర్‌ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు గడదాసు సునీల్‌కుమార్ లబ్ధిదారులకు అందజేశారు. జిల్లా అధ్యక్షుడు కాకులమర్రి లక్ష్మీనర్సింహారావు, బడే నాగజ్యోతి, గోవింద్‌నాయకులకృషితో చెక్కు మంజూరు అయ్యిందని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో అంతటి విజయ నాగరాజు, షఫీ, నర్సయ్య, చిన్ని కృష్ణ, రాంబాబు, బోజారావు పాల్గొన్నారు.



చెక్కు అందజేస్తున్న నాయకులు

రైతులను మోసం చేస్తే కేసులు

చిట్యాల: పత్తి, ధ్యాన్యాన్ని కొనుగోలు చేసేటప్పుడు తూకంలో మోసం చేస్తే క్రిమినల్ కేసులు నమోదు చేస్తామని సీఐ మల్లేశ్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఇటీవల మండలంలోని గోపాలపూర్ గ్రామంలో సంబంధిత అధికారుల నుండి ఎటువంటి పర్మిషన్ లేకుండా పత్తి కొనుగోలు చేస్తు క్వింటాకు 10కిలోలు తక్కువ వచ్చే విధంగా కంప్యూటర్ యంత్రాన్ని ఉపయోగిస్తూ పట్టుబడిన తూర్పాటి అశోక్‌పై చీటింగ్ కేసు నమోదు చేయడం జరిగిందని పేర్కొన్నారు. రైతులు ప్రభుత్వం ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు, పత్తి సీసీఐ కేంద్రాలల్లోనే అమ్ముకోవాలని సూచించారు.

ఘనంగా కార్తీక పౌర్ణమి వేడుకలు



ఏటూరునాగారం: శివలింగానికి అభిషేకం చేస్తున్న భక్తులు



ఏటూరునాగారం: నాగుపాము పుట్ట వద్ద పాలు పోస్తున్న మహిళలు



రాజుపేట శ్రీ కొండలింగేశ్వరస్వామి ఆలయంలో కార్తీక దీపాలు వెలిగిస్తున్న భక్తులు

ఏటూరునాగారం: మండలంలో కార్తీక పౌర్ణమి వేడుకలు అంబరాన్ని అంటాయి. మండల కేంద్రంలోని శ్రీఉమారామలింగేశ్వరస్వామి, రామన్నగూడెంలోని శివాలయం, షాపెల్లిలోని రాజన్నగుట్ట వద్ద భక్తులు ప్రత్యేక పూజా కార్యక్రమాలను నిర్వహించారు. శివాలయంలోని శివలింగానికి పంచామృత అభిషేకాలను భక్తులు చేపట్టగా ప్రత్యేక పూజలను అర్చకులు రాజ్‌కుమార్ నిర్వహించారు. మహిళలు 365 వత్తులతో దీపాలను వెలగించి ఇంటిల్లిపాదిని చల్లంగా చూడు అంటు శివపార్వతులను వేడుకున్నారు. అలాగే పవిత్రమైన ముళ్లకట్ట వద్ద గోదావరి నది తీరంలో పుణ్యస్నానాలను ఆచరించి పిండి దీపాలు, ఉసిరి దీపాలు, కొబ్బరి దీపాలను వెలగించి గోదావరిలో దీపాలను వదిలారు.

వెంకటాపురం(కె): మండలంలో శుక్రవారం కార్తీక పౌర్ణమి వేడుకలను ఘనంగా నిర్వహించారు. మహిళలు తెల్లావారు జామునే గోదావరి నదిలో స్నానాలు చేసి నది ఒడ్డున తులసి గద్దెలను ఏర్పాటు చేసి గౌరమ్మ పూజలు నిర్వహించారు. అలాగే మండల కేంద్రంలోని శివాలయంలోని ఉసిరి చెట్టు కింద దీపాలను వెలగించి పూజలు చేశారు.

వాజేడు: మండల వ్యాప్తంగా కార్తీక పౌర్ణమి వేడుకలను భక్తులు ఘనంగా నిర్వహించుకున్నారు. ఉసిరి కాయలు, ఆకులను నీటిలో ఉంచి స్నానాలను చేశారు. కొందరు భక్తులు గోదావరిలో పుణ్యస్నానాలను ఆచరించారు. గోదావరి వద్ద శివుడిని భక్తి శ్రద్ధలతో కొలవగా కొందరు ఇళ్ల వద్ద పూజలను చేశారు.

గోవిందరావుపేట: మండలంలోని గ్రామాల్లో కార్తీక పౌర్ణమి సందడి నెలకొంది. కార్తీక పౌర్ణమి సందర్భంగా శివాలయాలు భక్తులతో కిటకిటలాడాయి. శైవ క్షేత్రాలకు భక్తులు భారీగా తరలి వచ్చారు. ఆలయాల్లో ప్రత్యేక పూజలు చేశారు.

మంగపేట: మండలంలో కార్తీక పౌర్ణమి వేడుకలను ప్రజలు అత్యంత భక్తి శ్రద్ధల నడుమ శుక్రవారం ఘనంగా నిర్వహించుకున్నారు. మండల కేంద్రంలని శ్రీ ఉమా చంద్రశేఖరస్వామి, మల్లూరు శ్రీ శంభులింగేశ్వరస్వామి, చెరుపల్లి శ్రీ కోదండ రామాలయం, కమలాపురంలోని శ్రీ సీతారామచంద్రస్వామి, రాజుపేట కొండలింగేశ్వరస్వామి, లక్ష్మినర్సాపురం శ్రీనాగులమ్మ ఆలయాలకు భక్తులు తరలివచ్చారు. ఆలయాల్లో అర్చకులు నరేష్‌శర్మ, అనిపెద్ది నాగేశ్వర్‌రావు, వేణుమాదవ్ తదితరులు ఉదయం సుప్రబాత సేవతో పూజా కార్యక్రమాలు నిర్వహించారు. కార్యక్రమంలో ఉమాచంద్రశేఖర స్వామి ఆలయ చైర్మన్ కోలగట్ల నరేష్‌రెడ్డి, ఆయా గ్రామాల పెద్దలు, భక్తులు పాల్గొన్నారు.



మంగపేట: రాజుపేట శ్రీ నాగులమ్మ ఆలయంలో నాగులమ్మ పుట్ట వద్ద పూజలు చేస్తున్న భక్తులు



గోవిందరావుపేట: శ్రీ రామలింగేశ్వరస్వామిలో..



బోరునర్సాపురంలో నాగేంద్రస్వామి పుట్టలో పాలుపోస్తున్న భక్తులు



మల్లూరు శ్రీ శంభులింగేశ్వరస్వామి ఆలయంలో ధ్వజస్తంభం వద్ద దీపాలు వెలిగిస్తున్న భక్తులు



ఏటూరునాగారం: గోదావరి ఒడ్డు వెంట ఇసుకతో తయారు చేసిన శివుడికి పూజలు చేస్తున్న మహిళలు



గోవిందరావుపేట: మొక్కులు చెల్లించుకుంటున్న భక్తులు



వెంకటాపురం(కె): పూజలు చేస్తున్న మహిళలు



వెంకటాపురం(కె): పూజలు చేస్తున్న భక్తులు



మంగపేట: చుంచుపల్లి వద్ద..

బిర్సాముండా జీవితం ఆదర్శం



ఏటూరునాగారం: బిర్సాముండా చిత్రపటానికి పూలమాల వేస్తున్న నాయకులు



ములుగు: బిర్సాముండా చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న నాయకులు

బిర్సా ముండా జీవితం ఆదివాసీలకు ఆదర్శమని ఆదివాసీ నాయకులు అన్నారు. జిల్లా వ్యాప్తంగా బిర్సాముండా జయంతి వేడుకలను ఆదివాసీ సంఘాల ఆధ్వర్యంలో శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. బ్రిటిష్ ప్రభుత్వాలనికి వ్యతిరేకంగా పోరాడి ఆదివాసీ హక్కుల కోసం ప్రాణత్యాగం చేసిన మహోన్నత వ్యక్తి అని కొనియాడారు. యువత ఆయన ఆశయాలను ఆదర్శంగా తీసుకొని జాతి ఐక్యతకు కృషి చేయాలని అన్నారు. - సాక్షి నెట్‌వర్క్



ఎస్ఎస్ తాడ్వాయి: బిర్సముండా చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న విద్యార్థినులు



వాజేడు: నినాదాలు చేస్తున్న ఆదివాసీ నాయకులు



వెంకటాపురం(కె)లో..



వాజేడులో..

మంత్రి తుమ్మల జన్మదిన వేడుకలు



వాజేడు: రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు జన్మదిన వేడుకలను మండల కేంద్రంలో కాంగ్రెస్ నాయకులు శుక్రవారం ఘనంగా నిర్వహించారు. పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి కాకర్ల పూడి విక్రాంత్, సీనియర్ నాయకులు దంతులూరి విశ్వనాథ ప్రసాద రాజు, మాజీ జెడ్పీటీసీ తల్లడి పుష్పలత ఆధ్వర్యంలో కేక్ కట్ చేశారు. రాంబాబు, షాబీర్ పాషా, నర్సింహరావు, భరత్, శ్రీనాథ్, సీతాలు, ఆదినారాయణ, కాళీ, స్వామి తదితరులు ఉన్నారు.